# పంచగ్రంథము

ఐదవ పాఠము

## సరియైన దిశ

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాటశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# విషయ సూచిక


ఉపోద్ఘాతం ........ 1

సాహిత్య నిర్మాణము ........ 2

**విమోచన జలప్రళయం ........ 2**

ఆదిమ నిబంధన ........ 2

కొనసాగు నిబంధన ........ 3

నీటి నుండి తప్పించుకొనుట ........ 4

ఆరిన నేలలోనికి ప్రవేశించుట ........ 4

దైవిక జ్ఞాపకము ........ 4

**నూతన క్రమము ........ 5**

నోవహు కుమారులు ........ 5

బాబెలు యొక్క పరాజయము ........ 6

వాస్తవిక అర్థము ........ 7

**విమోచన జలప్రళయం ........ 8**

పోలికలు ........ 8

అంతర్భావములు ........ 10

**నోవహు కుమారులు ........ 10**

కనాను ........ 10

సంఘర్షణ ........ 11

అంతర్భావములు ........ 12

**బాబెలు యొక్క పరాజయము ........ 13**

పట్టణము ........ 13

జయము ........ 13

అంతర్భావములు ........ 15

ఆధునిక అనువర్తన ........ 17

**ఆరంభము ........ 17**

నిబంధన ........ 17

జయము ........ 18

**కొనసాగింపు ........ 19**

బాప్తిస్మము ........ 19

ఆత్మీయ యుద్ధము ........ 20

**నెరవేర్పు ........ 21**

అంతిమ ఉపద్రవము ........ 21

అంతిమ యుద్ధము ........ 22

ముగింపు ........ 23





వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# పంచగ్రంథము

ఐదవ పాఠము

సరియైన దిశ

## ఉపోద్ఘాతం

నేను యుక్రెయిన్ దేశములో బోధించుచున్న దినములలో, మెట్రో రైలులో నా గమ్యమును చేరుకొనుటకు కేవలం కొన్ని నిమిషములు మాత్రమే గడువు ఉండిన ఒక సన్నివేశం నాకు జ్ఞాపకముంది. నేను స్టేషన్ కు పరిగెత్తుకొని వెళ్లి, మెట్లు దిగి రైలు ద్వారములు మూసుకొనుచుండగా లోపలికి ప్రవేశించాను. నేను పట్టణము ఆవలికి ప్రయాణించాలి కాబట్టి, నేను కూర్చొని శ్వాస తీసుకొని కొద్దిసేపు సేదతీరాను. కొద్దిసేపు తరువాత ఒక్కసారిగా నాకు ఒక విషయం అర్థమయ్యింది. నేను వెనుకకు వెళ్తున్న రైలుబండి ఎక్కాను! స్వాభావికముగా, తరువాత మెట్రో స్టేషన్ కొన్ని మైళ్ల దూరములో ఉంది, మరియు అక్కడికి చేరుకొనుటకు చాలా సమయం పట్టింది. నేను అక్కడ దిగి వెనుకకు ప్రయాణం ఆరంభించే సరికి, నేను చాలా ఆలస్యమవుతానని నాకు స్పష్టమైయ్యింది. అప్పుడు, "ఇలా జరుగుతుందని నేను అనుకొనేలేదు, ఏది ఏమైనా కనీసం ఇప్పుడైనా నేను సరైన దిశలో వెళ్తున్నాను కదా" అని నాలో నేను ఆలోచన చేశాను.

జీవితములోని అనేక కోణములలో కూడా ఇలానే జరుగుతుంది. మన పరిస్థితులు ఎన్నడు కూడా పూర్ణమైనవి కావు, మరియు ఎక్కువ శాతం అవి పూర్ణతకు చేరువలో కూడా ఉండవు. మనము వెళ్లు ప్రతి చోట అనేక సమస్యలను సవాళ్లను ఎదుర్కొంటాము. అయినను, సరికాని మార్గములో వెళ్లుట కంటే కనీసం సరియైన దిశలో వెళ్లుట మేలని మనందరికీ తెలుసు.

ఈ పాఠమునకు "సరియైన దిశ" అని పేరు పెట్టాము, మరియు దీనిలో మనము ఆదికాండము 6:9-11:9ని చూడబోవుచున్నాము, ఇక్కడ నోవహు దినములలో సంభవించిన గొప్ప జలప్రళయము తరువాత తన ప్రజల కొరకు దేవుడు స్థాపించిన దిశను మనము అన్వేషించబోవుచున్నాము. మనము చూడబోవుచున్నట్లు, ప్రాచీన చరిత్రలోని ఈ అధ్యాయములలో మోషే ఇశ్రాయేలు ప్రజలు అనుసరించుటకు స్పష్టమైన దిశను ఇచ్చాడు. అది వారు ఆశించినది కాకపోవచ్చుగాని, అది వారిని గొప్ప ఆశీర్వాదములోనికి నడిపించుటకు దేవుడు నియమించినదైయున్నది. మరియు ప్రాచీన చరిత్రలోని ఈ భాగము క్రైస్తవులకు కూడా చాలా ప్రాముఖ్యమైనది, ఎందుకంటే మనము కూడా ఇదే దిశను అనుసరించాలి.

ఆదికాండము 6:9-11:9పై మన అధ్యయనము మూడు భాగములుగా విభాగించబడుతుంది: మొదటిగా, ఈ అధ్యాయముల యొక్క సాహిత్య నిర్మాణమును చూద్దాము; రెండవదిగా, మోషే ఈ సాహిత్యమును ఇశ్రాయేలుకు ఎందుకు వ్రాశాడో వివేచిస్తూ వాటి యొక్క వాస్తవిక అర్థమును విశదీకరిద్దాము; మరియు మూడవదిగా, ఈ అధ్యాయములను మన జీవితములకు అనువర్తించుకొనుటకు క్రొత్త నిబంధన యొక్క నడిపింపును చూద్దాము. సరియైన దిశను గూర్చిన మన అధ్యయనమును ఈ అధ్యాయముల యొక్క సాహిత్య నిర్మాణమును పరిశీలిస్తూ ఆరంభిద్దాము.

# సాహిత్య నిర్మాణము

ఆదికాండము 6:9-11:9 ప్రాచీన చరిత్రలోని ఒక విశాలమైన భాగమైయున్నది, మరియు దీనిని అనేక విధాలుగా వర్గీకరించవచ్చు. మన ఉద్దేశ్యముల కొరకు, ఈ అధ్యాయములను రెండు ముఖ్య భాగములుగా వర్గీకరించాము. మొదటి భాగము 6:9-9:17, మరియు దీనికి "విమోచన జలప్రళయము" అను శీర్షికనిచ్చాము. ఆదికాండములోని ఈ భాగములో, నోవహు దినములలో సంభవించిన జలప్రళయమును మోషే వర్ణించాడు. ఈ సాహిత్యములోని రెండవ భాగము ఆదికాండము 9:18-11:9, దీనికి "నూతన క్రమము" అను శీర్షికనిచ్చాము. ఇది జలప్రళయము తరువాత జరిగిన అనేక ప్రాముఖ్యమైన సంఘటనలను వివరిస్తుంది, మరియు జలప్రళయం తరువాత లోకమును నియంత్రించిన కొనసాగు పద్ధతులను స్థాపించిన సంఘటనలను వర్ణిస్తుంది. ఈ అధ్యాయముల యొక్క సాహిత్య పద్ధతిని గూర్చి మేలైన అవగాహనను పొందుటకు, ఈ రెండు ముఖ్య భాగములను మనము చూద్దాము. నోవహు దినములలో సంభవించిన జలప్రళయమును గూర్చి మోషే వ్రాసిన వృత్తాంతములోని నిర్మాణమును పరీక్షిస్తూ ఆరంభిద్దాము.

## విమోచన జలప్రళయం

నోవహు దినములలోని జలప్రళయమును గూర్చిన వృత్తాంతము ఒక స్పష్టమైన సాహిత్య పద్ధతిని కనుపరుస్తుంది అని ఈ మధ్య కాలములో అనేకమంది వ్యాఖ్యానకర్తలు గుర్తించారు. ఈ పద్ధతిని అనేక విధాలుగా వర్ణించుట సాధ్యమైనప్పటికీ, ఈ అధ్యాయములు ఒక పొందికగల ఐదు- దశల నాటకమును ఏవిధంగా రూపొందిస్తాయో ఈ అధ్యయనములో చూద్దాము.

### ఆదిమ నిబంధన

ఈ కథనము యొక్క మొదటి దశ ఆదికాండము 6:9-22లో ప్రత్యక్షమవుతుంది, మరియు దీనిని మనము నోవహుతో "ఆదిమ దైవిక నిబంధన" అని పిలుద్దాము. కథనము యొక్క ఈ భాగములో, భ్రష్టమైన లోకములో నోవహు నీతిమంతునిగా ఉండెను అని మోషే నివేదించాడు. దేవుడు నోవహుకు ప్రత్యక్షమై, తాను మానవాళిని ఎందుకు నాశనము చేయగోరాడో వివరించాడు. ఆది. 6:13లో మనము ఈ మాటలను చదువుతాము.

> దేవుడు నోవహుతో సమస్త శరీరుల మూలముగా భూమి బలాత్కారముతో నిండియున్నది గనుక నా సన్నిధిని వారి అంతము వచ్చియున్నది; ఇదిగో వారిని భూమితోకూడ నాశనము చేయుదును (ఆది. 6:13).

అయినను, నోవహు అను పేరుగల ఒక మనుష్యుని మరియు అతని కుటుంబమును విమోచించుట ద్వారా దేవుడు పునఃఆరంభించుటకు నిర్ణయించుకున్నాడని ఈ కథనము యొక్క మొదటి దశ తెలియజేస్తుంది. నోవహుకు తన ఆలోచనలను తెలియపరచుటకు, దేవుడు నోవహుతో ఆదిమ



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

నిబంధనను చేశాడు. ఆది. 6:17-18లో, దేవుడు నోవహుతో ఈ మాటలను పలికాడని మనము చదువుతాము.

> లోకమందున్న సమస్తమును చనిపోవును; అయితే నీతో నా నిబంధన స్థిరపరచుదును; నీవును నీతోకూడ నీ కుమారులును నీ భార్యయు నీ కోడండ్రును ఆ ఓడలో ప్రవేశింపవలెను (ఆది. 6:17-18).

జలప్రళయ కథనము యొక్క ఆరంభములో, నోవహును అతని కుటుంబమును రానున్న జలప్రళయం నుండి విమోచిస్తానని దేవుడు ఒక నిబంధన ఒడంబడికను చేశాడు. ఈ నిబంధన నోవహు విమోచనను సునిశ్చితము చేసింది, మరియు అతనిని జలప్రళయం తరువాత నూతన మానవాళికి శిరస్సుగా చేసింది.

దేవుడు నోవహుతో చేసిన ఆదిమ నిబంధనతో జలప్రళయ వృత్తాంతము ఏ విధంగా ఆరంభమవుతుందో మనము చూశాము గనుక, మొదటి భాగమును సమతుల్యపరచు చివరి భాగమైన 8:20-9:17ను మనము చూడవలసియున్నది, దీనికి మనము నోవహుతో చేసిన "కొనసాగు దైవిక నిబంధన" అని పేరు పెట్టాము.

## కొనసాగు నిబంధన

మన శీర్షిక సూచించుచున్నట్లు, ఈ వాక్యభాగములో జలప్రళయం తరువాత దేవుడు నోవహు యొద్దకు తిరిగివెళ్లి అతనితో మరొక నిబంధన చేశాడు. దేవుడు మానవాళికి లోకములో ఒక నూతన క్రమము అను అవకాశమును ఇవ్వాలని నిర్ణయించుకున్నాడు. ఆది. 8:22లో ఇలా వ్రాయబడియున్నది:

> భూమి నిలిచియున్నంతవరకు వెదకాలమును, కోతకాలమును శీతోష్ణములును వేసవి శీత కాలములును రాత్రింబగళ్లును ఉండక మానవని తన హృదయములో అనుకొనెను (ఆది. 8:22).

ఈ నూతన గమనము యొక్క నిశ్చయతను స్థిరపరచుటకు, ఆది. 9:11-15 వచనములలో జలప్రళయ కథనము యొక్క ముగింపులో దేవుడు నోవహుతో రెండవ నిబంధన చేశాడు.

> నేను మీతో నా నిబంధన స్థిరపరచుదును; సమస్త శరీరులు ప్రవాహ జలములవలన ఇకను లయపరచబడరు; భూమిని నాశనము చేయుటకు ఇకను జలప్రవాహము కలుగదని పలికెను ... మేఘములో నా ధనుస్సును ఉంచితిని; అది నాకును భూమికిని మధ్య నిబంధనకు గురుతుగా నుండును. భూమిపైకి నేను మేఘమును రప్పించునప్పుడు ఆ ధనుస్సు మేఘములో కనబడును. అప్పుడు నాకును మీకును సమస్త జీవరాసులకును మధ్యనున్న నా నిబంధనను జ్ఞాపకము చేసికొందును (ఆది. 9:11-15).

నోవహు దినములలో కలిగిన జలప్రళయ వృత్తాంతము యొక్క ముగింపు భూమిని మరొకసారి నాశనము చేయను అని దేవుడు చేసిన నిబంధన వాగ్దానముతో, మరియు తాను చేసిన వాగ్దానమును



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఎన్నడు మరచిపోను అనుటకు చిహ్నముగా దేవుడు మేఘములలో ఇంద్రధనుస్సును ఉంచుటతోను ముగుస్తుంది. ఈ ముగింపు నిబంధన వాగ్దానము ప్రాచీన కాలములో నోవహు కలిగియుండిన గొప్ప ప్రాముఖ్యతను సూచిస్తుంది. ఆతడు నిబంధనకు, అనగా భవిష్యత్ తరములన్నిటికి వ్యాపించిన నిబంధనకు మధ్యవర్తిగా ఉండెను.

ఈ వృత్తాంతము యొక్క ఆరంభ మరియు ముగింపు భాగములను మనస్సులో ఉంచుకొని, జలప్రళయ కథనము యొక్క లోపలి వివరాలను చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము. మధ్య భాగము దేవుని ఆదిమ నిబంధన నుండి అంతిమ నిబంధనలోని క్రొత్త క్రమములోనికి మూడు ముఖ్యమైన మెట్లలో వ్యాపిస్తుంది.

## నీటి నుండి తప్పించుకొనుట

ఈ కథనము యొక్క రెండవ మెట్టు 7:1-16లో కనిపిస్తుంది, దీనికి నోవహు "నీటి నుండి తప్పించుకొనుట" అను శీర్షికనిచ్చాము. ఈ సాహిత్యము ముక్కుసూటిగా ఉంది. నోవహు ఓడను తయారుచేసి ప్రతి రకమైన జంతువులను దానిలోనికి తెచ్చాడు, తరువాత లోకము జలప్రళయముతో నిండిపోయింది, కాని నోవహు, అతని కుటుంబము, మరియు అతడు పోగుచేసిన జంతువులు ఓడలో భద్రపరచబడినవి.

## ఆరిన నేలలోనికి ప్రవేశించుట

నోవహు జలప్రళయ వృత్తాంతములోని నాల్గవ భాగము రెండవ మెట్టుకు ఒక నాటకీయమైన వ్యత్యాసముగా ఉన్నది. ఇది ఆది. 8:6-19లో నోవహు ఆరిన నేల మీదికి దిగుటను గూర్చి వర్ణిస్తుంది. జలప్రళయము యొక్క నీరు తగ్గుముఖం పట్టిన తరువాత, ఓడను వదిలిపెట్టుటకు నోవహు ఆరిన నేల కొరకు ఎదురుచూశాడు. కొంతకాలం ఎదురుచూసిన తరువాత, ఆరిన నేల ప్రత్యక్షమైయ్యింది మరియు దేవుడు ఇంతకు ముందు ఓడలోనికి ప్రవేశించమని ఆజ్ఞాపించినట్లే, ఓడను విడిచివెళ్లమని నోవహుకు ఆజ్ఞాపించాడు.

## దైవిక జ్ఞాపకము

ఇప్పుడు మనము ఈ కథనము యొక్క మధ్య భాగము అనగా మలుపుయైన ఆది. 7:17-8:5ను చూచుటకు సిద్ధముగా ఉన్నాము, దీనికి "దైవిక జ్ఞాపకము" అను శీర్షికనిచ్చాము. ఈ వచనములు జలప్రళయము వచ్చి భూమి మీద ఉన్న జీవులన్నిటిని నాశనము చేసిన వివరణను ఇస్తూ ఆరంభమవుతాయి. ఈ భాగము యొక్క ముగింపులోగా, జలప్రళయం శాంతించుట ఆరంభమైయ్యింది.

ఇప్పుడు, దేవుడు జలప్రళయమును ఎందుకు శాంతింపజేశాడో తెలుపు ఒక సులువైన కాని అద్భుతమైన మాట ఈ భాగము యొక్క మధ్యలో ఉంది. ఆది. 8:1లో మోషే వ్రాస్తూ అంటాడు, జలప్రళయము మధ్యలో:

> దేవుడు నోవహును అతనితో కూడ ఓడలోనున్న సమస్త జంతువులను సమస్త పశువులను జ్ఞాపకము చేసికొనెను. దేవుడు భూమిమీద వాయువు విసరునట్లు చేయుటవలన నీళ్లు తగ్గిపోయెను (ఆది. 8:1).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

తన మహా కనికరము చొప్పున, నోవహుతోను అతనితో ఉన్నవారితోను తాను చేసిన నిబంధనను దేవుడు మరచిపోలేదు. ఓడలో ఉన్న ప్రయాణికులను ఆయన జ్ఞాపకము చేసుకున్నాడు, మరియు వారి పక్షమున ప్రవాహ జలములను శాంతింపజేశాడు.

నోవహు జలప్రళయమును గూర్చిన ఈ ఆకారము ఈ వృత్తాంతము యొక్క ప్రాథమిక విషయములను వెలుగులోనికి తెస్తుంది. మోషే జలప్రళయమును గూర్చి ఒక విమోచనా వృత్తాంతముగా వ్రాశాడు. భూమి మీద ఉన్న దుష్టుల మీదికి తీర్పు వచ్చినప్పటికీ, నోవహు ద్వారా దేవుడు లోకములోనికి అమోఘమైన ఆశీర్వాదములను కూడా తెచ్చాడని చూపుట ఇక్కడ మోషే యొక్క ముఖ్య ఉద్దేశమైయుండినది.

ఆదికాండము 6:9-11:9 యొక్క మొదటి భాగమును మనము చూశాము కాబట్టి, ఇప్పుడు ఆదికాండము 9:18-11:9లో ఉన్న మన రెండవ ముఖ్యభాగమైన నూతన క్రమమును చూడబోవుచున్నాము.

## నూతన క్రమము

9-11లో మోషే ఇచ్చిన నూతన క్రమమును గూర్చిన కథనము రెండు ముఖ్య భాగములుగా విభజించబడింది. ఒక వైపున, ఆది. 9:18-10:32 నోవహు కుమారుల మీద దృష్టిపెడుతుంది. మరొక వైపున, ఆది. 11:1-9 బాబెలు పట్టణము యొక్క ఓటమిని గూర్చినది. ఈ రెండు వాక్యభాగములకు మధ్య ఎటువంటి సంబంధము లేనట్లు అనిపించినప్పటికీ, ప్రపంచము యొక్క నూతన క్రమమునకు ఒక మాదిరిని సృష్టించుటకు ఇవి కలిసి పని చేస్తాయని మనము చూద్దాము. ఆ సమయము మొదలుకొని ఇవి ప్రపంచ చరిత్ర యొక్క ముఖ్యమైన లక్షణములను నిర్ణయించాయి. మొదటిగా నోవహు కుమారుల యొక్క వృత్తాంతమును మరియు నూతనముగా నియమించబడిన ఈ లోకము యొక్క చిత్రమునకు వారు ఇచ్చిన తోడ్పాటును చూద్దాము.

### నోవహు కుమారులు

ఆదికాండము 9-10 అధ్యాయములలో మోషే నమోదు చేసిన నోవహు కుమారుల కథనములో ఒక శీర్షిక మరియు రెండు ముఖ్య భాగములు ఉన్నాయి. ఆదికాండములోని ఈ భాగము నోవహు యొక్క ముగ్గురు కుమారుల మీద, మరియు భూమి మీద వారు ఎలా వ్యాపించారు అను విషయము మీద దృష్టిపెట్టు శీర్షికను 9:18-19లో మనము కనుగొంటాము.

ఈ శీర్షిక కోవలో, నోవహు కుమారులను గూర్చి మోషే యొక్క నివేదిక రెండు ముఖ్య భాగములుగా విభాగించబడుతుంది. ప్రప్రథమంగా, 9:20-29లో ఉన్న వృత్తాంతము కుమారుల మధ్య ఉన్న వ్యత్యాసమును తెలియపరుస్తుంది. మరియు రెండవ స్థానంలో, 10:1-32 నోవహు కుమారులు మరియు వారి వారసుల యొక్క వ్యాప్తిని వర్ణిస్తుంది. ఈ భాగములను వేరువేరుగా చూచుట ఉపయోగకరముగా ఉంటుంది.

ఆదికాండము 9:20-29లో ఉన్న సుపరిచితమైన వాక్యభాగము హాము కుమారుడైన కనాను శపించబడుటను గూర్చి మాట్లాడుతుంది. ఆది. 9:24-27లో మోషే వ్రాసిన మాటలను వినండి:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> **అప్పుడు నోవహు మత్తునుండి మేలుకొని తన చిన్న కుమారుడు చేసినదానిని తెలిసికొని కనాను శపింపబడినవా[డు]... అనెను. మరియు అతడు షేము దేవుడైన యెహోవా స్తుతింపబడునుగాక... దేవుడు యాపెతును విశాలపరచును... అనెను (ఆది. 9:24-27).**

సులువుగా చెబితే, నోవహు వారసుల మధ్య జరిగిన ఒక ముఖ్యమైన వ్యత్యాసమునకు కారణమైన సన్నివేశములను ఈ కథనము నివేదిస్తుంది. నోవహు హాము కుమారుడైన కనానును శపించాడు. కనాను అతని సహోదరులకు దాసాను దాసుడుగా ఉంటాడని శపించాడు. అయినను, నోవహు మిగిలిన ఇద్దరు కుమారులైన షేము మరియు యాపెతు మీద ఆశీర్వాదములు ప్రకటించాడు, ఎందుకంటే వారు ఆయనకు గౌరవమును చూపారు.

జలప్రళయము తరువాత నూతన క్రమమును గూర్చి తాను ఇచ్చిన వివరణలో మోషే ఈ వృత్తాంతమును చేర్చాడు, ఎందుకంటే మానవాళి అంతా నోవహు యొక్క ముగ్గురు కుమారులలో నుండి ఉనికిలోకి వచ్చింది. ఇక్కడ చేయబడిన వ్యత్యాసములు బైబిలు చరిత్రలో ఈ కాలము మొదలుకొని మానవ అనుబంధముల క్రియాశీలకములను నిర్ధారించాయి.

నోవహు కుమారుల మధ్య ఈ వ్యత్యాసములపై ఈ దృక్పథము 10వ అధ్యాయములో నిర్ధారించబడింది: నోవహు కుమారుల యొక్క వ్యాప్తి. ఆదికాండము 10వ అధ్యాయములో నోవహు దినములకు చాలా కాలము తరువాత వచ్చిన తరములను చూస్తూ, హాము, షేము, యాపెతు యొక్క వారసులు లోకములో ఏ ప్రాంతములకు వెళ్లారో మోషే ఒక నమూనా సూచీని ఇచ్చాడు. ఆదికాండము 10వ అధ్యాయము ప్రకారం, యాపెతు కుమారులు కనానుకు ఉత్తరమున, ఈశాన్యమున, వాయువ్యమూలన ఉన్న ప్రాంతములను ఆక్రమించారు. కొన్ని మినహాయింపులతో, హాము కుమారులు ఉత్తర ఆఫ్రికా ప్రాంతమునకు వెళ్లారు, మరియు హాము యొక్క ప్రత్యేకమైన కుమారుడైన కనాను, ఇశ్రాయేలీయుల వాగ్దాన దేశమైన కనానులో నివసించాడు. షేము కుమారులు లేక సెమిటిక్ ప్రజలు ఎక్కువగా అరేబియా ప్రాంతమును ఆక్రమించారు.

ఆదికాండము 10వ అధ్యాయములో ఉన్న నివేదిక వర్ణనాత్మకముగా ఉంది మరియు వలసల యొక్క సామాన్య ధోరణిని ఇచ్చునట్లు రూపొందించబడింది. అయితే జలప్రళయము తరువాత నూతన క్రమములో మానవ సంకర్షణలను తీర్చిదిద్దిన సుదీర్ఘ-కాల ధోరణులను ఉదాహరించుటకు మోషేకు ఈ సామన్య ధోరణులు సరిపోయాయి.

ఆదికాండము 9-10లో నోవహు కుమారుల మీద మోషే పెట్టిన దృష్టి యొక్క సాహిత్య నిర్మాణమును మనము చూశాము కాబట్టి, జలప్రళయం తరువాత నూతన క్రమములోని రెండవ భాగమును చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము: 11:1-9లో బాబెలు పట్టణము యొక్క ఓటమి.

## బాబెలు యొక్క పరాజయము

బాబెలు గోపురమును గూర్చిన వృత్తాంతము ఐదు సమాంతర నాటకీయ దశలుగా విభజించబడుతుంది. 1, 2 వచనములలోని మొదటి దశ మానవాళిలోని ఎక్కువ శాతం కలిసి ఉండుటతో ఆరంభమవుతుంది. దీనికి భిన్నముగా, ఈ కథనము 8, 9 వచనాలలో దేవుడు మానవాళి యొక్క భాషలను తారుమారు చేస్తూ వారిని భూమియందంతటా చెదరగొట్టుటతో ముగుస్తుంది. మానవాళి ఒకే

భాష కలిగి కలిసి ఉండుటలో నుండి అనేక భాషలు కలిగి ఏ విధంగా చెదిరిపోయింది? ఏమి జరిగిందో మధ్య భాగము వివరిస్తుంది.

3, 4 వచనాలలో ఉన్న రెండవ దశ ప్రజలు కలిగియుండిన ప్రణాళికను నివేదిస్తుంది. వారు మహా ఖ్యాతిని సంపాదించుకొనుటకు మరియు ఎదురులేనివారిగా ఉండుటకు ఆకాశమును తాకు విధముగా ఒక పట్టణమును కట్టాలని ఆశించారు. అయితే, 6, 7 వచనములలో ఉన్న ఈ కథనము యొక్క నాల్గవ దశ దేవుని యొక్క ఎదురు-ప్రణాళికను నివేదిస్తూ మానవ ప్రణాళికను సమతుల్యము చేస్తుంది. ప్రజల భాషలను తారుమారు చేస్తు పట్టణముపై దాడి చేసి, మరియు దానిలోని గోపురము యొక్క నిర్మాణ కార్యమును వమ్ము చేయునట్లు దేవుడు తన పరలోక సైన్యమును పంపాడు.

ఈ వృత్తాంతము యొక్క మలుపు 5వ వచనములో కనిపిస్తుంది, అక్కడ దేవుడు పట్టణమును మరియు దాని గోపురమును పరిశీలించాడు. దేవుడు పట్టణమును దానిలోని నివాసుల యొక్క అహంకార ప్రణాళికలను చూసిన తరువాత, బాబెలు పట్టణమును పడగొట్టాలని ఆయన నిర్ణయించుకున్నాడు.

కాబట్టి, జలప్రళయం తరువాత జీవితము కూడా మనము ఊహించిన విధముగా పరదైసుగా ఉండలేదు అని మోషే మాటలు తెలియజేస్తాయి. భిన్నముగా, నూతన క్రమములో కూడా మానవులలోని పలు గుంపుల మధ్య క్లిష్టమైన సంకర్షణలు జరిగాయని నోవహు కుమారుల యొక్క వృత్తాంతము తెలియజేస్తుంది. దీనిలో దేవుడు చూపిన బలమైన ప్రతిఘటన, మరియు ఆయనను ఎదురించినవారిని దేవుడు ఓడించిన వివరములు కూడా ఉన్నాయి. ఈ నూతన క్రమములోని నిర్మాణములు ఆధునిక జీవులమైన మనకు వింతగా అనిపించవచ్చుగాని, మోషే ఈ అధ్యాయములను మొదటిగా వ్రాసిన ఇశ్రాయేలీయుల అనుభవాలతో ఇవి చాలా సూటిగా మాట్లాడాయి.

ఆదికాండము 6:9-11:9 యొక్క సాహిత్య నిర్మాణమును మనము చూశాము కాబట్టి, ఇప్పుడు రెండవ ప్రశ్నను అడుగుటకు మనము సిద్ధముగా ఉన్నాము: మోషే ఈ జలప్రళయ కథనమును మరియు దాని ద్వారా ఏర్పడిన నూతన క్రమమును గూర్చి ఎందుకు వ్రాశాడు? ఇశ్రాయేలీయులు వాగ్దాన దేశము వైపుకు ఆయనను వెంబడించుచుండగా అతడు వారికి ఏ పాఠములను బోధించాడు?

## వాస్తవిక అర్థము

ప్రాచీన చరిత్రలోని ఈ కాలము యొక్క వాస్తవాలను ఇశ్రాయేలుకు తెలియపరచుటకు మోషే నోవహు జలప్రళయమును గూర్చి మరియు నూతన క్రమమును గూర్చి వ్రాశాడు అనుటలో ఎలాంటి సందేహము లేదు. అయినను, అతని మనస్సులో ఏమున్నదో సరిగా నిర్ధారించుటకు, అతని నివేదిక చాలా వర్ణణాత్మకముగాను, కొన్ని శీర్షికల మీద మాత్రమే దృష్టిపెట్టినదిగాను ఉన్నది. కేవలం మునుపటిని గూర్చి నివేదించుటకు మాత్రమే మోషే వ్రాయలేదుగాని, తన దినములలోని ఇశ్రాయేలును నిర్దేశించుటకు కూడా వ్రాశాడు.

ఆది. 6:9-11:9లో ఉన్న మూడు భాగములను చూస్తూ మోషే యొక్క ఉద్దేశ్యమును విశదీకరిద్దాము: మొదటిగా, జలప్రళయ కథనము యొక్క వాస్తవిక అర్థమును మనము పరీక్షిద్దాము;



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

తరువాత నోవహు కుమారులను గూర్చి మోషే ఇచ్చిన నివేదికను చూద్దాము; చివరిగా, ప్రాచీన చరిత్ర యొక్క చివరి భాగమైన — బాబెలు పరాజయము — యొక్క వాస్తవిక అంతర్భావాల మీద దృష్టిపెడదాము. నోవహు దినములలోని జలప్రళయమును తన కాలము నాటి ఇశ్రాయేలుతో ఎలా పోల్చాడో మొదట చూద్దాము.

## విమోచన జలప్రళయం

జలప్రళయ కథనమును మోషే ఎలా ఉపయోగించాడో వివేచించుటకే, వృత్తాంతము యొక్క రెండు కోణములను మనము చూద్దాము: మొదటిగా, జలప్రళయము మరియు నిర్గమముకు మధ్య అతడు స్థాపించిన పోలికలు; రెండవదిగా, ఇశ్రాయేలు కొరకు ఈ పోలికల యొక్క అంతర్భావములు. తన సొంత జీవితము మరియు పరిచర్యను ప్రతిబింబించునట్లు నోవహును గూర్చి వ్రాయుట ద్వారా మోషే జలప్రళయమునకు మరియు తన కాలమునకు మధ్య పోలికలను స్థాపించాడు. ఇప్పుడు, స్పష్టముగా, మోషే మరియు నోవహు జీవితముల మధ్య అనేక వ్యత్యాసములు ఉన్నాయి, మరియు వీటిని మనము విసర్జించకూడదు. అయినను, తన ఇశ్రాయేలీయ పాఠకులు నోవహును మోషేకు ముందు నడిచినవానిగా లేక ఛాయగా చూచునట్లు అతడు ఉద్దేశ్యపూర్వకముగా నోవహును గూర్చి వ్రాశాడని స్పష్టమవుతుంది.

### పోలికలు

నోవహు మరియు మోషే మధ్య కనీసం ఎనిమిది ప్రాముఖ్యమైన పోలికలు ఉన్నాయి. మొదటిగా, హింస యొక్క ఉద్దేశము విషయములో మోషే తనకు మరియు నోవహుకు మధ్య పోలికను చూపాడు. లోకము హింసతో నిండియుండెను గనుక నోవహు కాలములోని జలప్రళయం సంభవించెనని ఆది. 6:13లో నుండి మీరు జ్ఞాపకము చేసుకోవచ్చు. నిర్గమ. 1-2 స్పష్టము చేయుచున్నట్లు, మోషే పొందిన పిలుపునకు ముందు ఐగుప్తీయులు ఇశ్రాయేలు ప్రజలను చిత్రహింసలు పెట్టారు. ఐగుప్తు నుండి మోషే సాధించిన విమోచన ఇశ్రాయేలు ప్రజలు అనుభవించిన హింసకు ప్రతిస్పందనగా ఉన్నది. కాబట్టి, హింస నుండి విమోచన కలిగించుట నోవహు మరియు మోషే చేసిన పని.

మోషే “ఓడ” అను పదమును ఉపయోగించిన విధానములో రెండవ పోలిక కనిపిస్తుంది. ఆదికాండము 6-9లో నోవహు ఓడ కొరకు ఉపయోగించిన హెబ్రీ పదము *తెవహ్* (*תֵּבָה*). ఆసక్తికరముగా, *తెవహ్* అను పదమును మోషే తరువాత నిర్గమ. 2:3, 4లో మాత్రమే ఉపయోగించాడు. అక్కడ తన తల్లి తనను ఉంచిన బుట్టను అతడు ఓడ, లేక *తెవహ్* అని పిలచాడు. నోవహు ఓడ చాలా పెద్దది మరియు మోషే ఓడ చాలా చిన్నదైనప్పటికీ, తాను మరియు నోవహు ఇరువురు ఒక ఓడ లేక *తెవహ్* ద్వారా జల మరణములను తప్పించుకున్నారని మోషే గుర్తించాడు.

మూడవదిగా, దైవిక నిబంధనల యొక్క ప్రాముఖ్యత కూడా నోవహు మోషేకు ముందు నడిచాడు అను విషయమును స్థాపిస్తుంది. మనము ఇంతకు ముందు చూసినట్లు, ఆది. 6:18 మరియు 9:11-17 ప్రకారం, మానవ జాతి అంతటికి ప్రాతినిధ్యం వహిస్తూ నోవహు దేవునితో నిబంధనలో పాలుపంచుకున్నాడు. అయితే, మోషే ఇశ్రాయేలుకు చేసిన ప్రధానమైన సేవలలో ఒకటి దైవిక నిబంధనకు మధ్యవర్తిగా ఉండుట అని మనకు తెలుసు. నిర్గమ 19-24 చాలా చక్కగా తెలియజేయుచున్నట్లు, వారు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

సీనాయి పర్వతము యొద్దకు వచ్చినప్పుడు ఇశ్రాయేలు ప్రజలను యెహోవాతో ఒక విశేషమైన నిబంధనలోనికి నడిపించుటకు మోషే ఎన్నుకొనబడ్డాడు.

నీటి ద్వారా తీర్పు యొక్క ప్రాముఖ్యత ఇద్దరు పురుషుల మధ్య నాల్గవ పోలికను స్థాపిస్తుంది. ఆదికాండము 6-9లో, భూమి మీద ఉన్న దుష్టులను నాశనము చేసిన జలప్రళయములో నోవహును మరియు అతని కుటుంబమును సురక్షితముగా ఉంచుట ద్వారా దేవుడు వారిని విమోచించాడు. ఇంచుమించు ఇదే విధముగా, నిర్గమ. 13-15 సెలవిచ్చుచునట్లు, యెర్ర సముద్రపు నీటి మధ్యలో నుండి ప్రయాణించుట ద్వారా మోషే ఇశ్రాయేలును ఐగుప్తులో నుండి బయటకు నడిపించాడు, కాని అవే నీరు ఐగుప్తు హింసకుల సైన్యమును నాశనము చేసింది.

ఐదవదిగా, నోవహు దినములలో మరియు మోషే దినములలో కూడా నీటిని తొలగించుటకు దేవుడు గాలిని పంపాడు. మనము ఇంతకు ముందు చదివినట్లు, ఆది. 8:1 ప్రకారం, నోవహు దినములలోని నీటిని తొలగించుటకు దేవుడు గాలిని పంపాడు. అదే విధముగా, నిర్గమ. 14:21 ప్రకారం, యెర్ర సముద్రము యొద్ద, "యెహోవా బలమైన తూర్పుగాలిచేత సముద్రమును తొలగించి దానిని ఆరిన నేలగా చేసెను."

జంతువుల మీద పెట్టబడిన ఉద్ఘాటనలో ఆరవ పోలిక కనిపిస్తుంది. ఆది. 6:19 సెలవిచ్చుచునట్లు, ఓడలోనికి జంతువులను తీసుకొని రమ్మని దేవుడు నోవహును హెచ్చరించాడు. కనీసం నాలుగు సార్లు, నిర్గమకాండము ఐగుప్తులో నుండి ఇశ్రాయేలీయులతో వచ్చిన జంతువులను ప్రస్తావిస్తుంది. తన దినములలోని జంతువులను తీసుకొని రమ్మని దేవుడు నోవహును ఆజ్ఞాపించినట్లే, వాగ్దాన దేశములోనికి జంతువులను తెమ్మని దేవుడు మోషేను ఆజ్ఞాపించాడు.

ఏడవదిగా, దైవిక జ్ఞాపకము అను అంశము కూడా నోవహు మోషేలను కలుపుతుంది. ఆది. 8:1లో, నోవహు దినములలో నీరు ఎగసినప్పుడు, దేవుడు నోవహును జ్ఞాపకము చేసుకున్నాడు కాబట్టి అతని పక్షమున కార్యము చేశాడు. అతనిని జలప్రళయములో సురక్షితముగా ఉంచుతానని దేవుడు నోవహుతో నిబంధన చేశాడు కాబట్టి, ఆయన నిబంధనను జ్ఞాపకముంచుకున్నాడు. ఇంచుమించు ఇదే విధముగా, తాను నిబంధనను జ్ఞాపకము చేసుకున్నాడు కాబట్టి ఇశ్రాయేలును ఐగుప్తు నుండి విడిపించానని దేవుడు మోషేకు సెలవిచ్చాడు. నిర్గమ. 6:5లో దేవుడు మోషేతో అనిన మాటలను వినండి:

> ఐగుప్తీయులు దాసత్వమునకు లోపరచియున్న ఇశ్రాయేలీయుల మూలుగును విని నా నిబంధనను జ్ఞాపకముచేసికొని యున్నాను (నిర్గమ. 6:5).

దైవిక జ్ఞాపకము జలప్రళయములోను నిర్గమములోను ఒక ప్రాముఖ్యమైన పాత్రను పోషించింది.

చివరిగా, ప్రకృతి ఆశీర్వాదము కూడా నోవహును మోషేతో అనుబంధపరుస్తుంది. మానవాళికి ఉపయోగపడు స్థిరమైన నిలిచియుండు ప్రాకృతిక క్రమము ఉంటుంది అని దేవుడు వాగ్దానము చేసిన నూతన లోకములోనికి నోవహు మానవ జాతిని తెచ్చాడు. ఇదే విధంగా, వాగ్దాన భూమిలో, ప్రకృతి స్థిరముగా ఉంటుంది అని, ఇంచుమించు అదే విధముగా ఉపయోగకరముగా ఉంటుంది అని మోషే ఇశ్రాయేలుకు తెలిపాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

నోవహు మరియు మోషేకు మధ్య ఉన్న ఈ పోలికలను మనస్సులో ఉంచుకొని, ఇశ్రాయేలు దేశమునకు ఈ సమాంతరతల యొక్క అంతర్భావములను చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము. మోషే ఈ పోలికలను ఎందుకు స్థాపించాడు?

### అంతర్భావములు

ఈ సాహిత్యము యొక్క వాస్తవిక అంతర్భావములను అర్థము చేసుకొనుటకు, ఇశ్రాయేలు ప్రజలు మోషేపై ఘోరముగా తిరుగుబాటు చేసి, అతని అధికారమును, నిర్గమము మరియు స్వాధీనమును గూర్చి అతడు కలిగియుండిన ప్రణాళికలోని జ్ఞానమును ప్రశ్నించారని మనము జ్ఞాపకము చేసుకోవాలి. తన పరిచర్యలో తాను ఎదుర్కొన్న ఈ సవాళ్లు మోషే తనను నోవహుతో పోల్చుకొనునట్లు పురికొల్పాయి.

ఘోరమైన ప్రాచీన హింస నుండి మానవాళిని విడిపించుటకు మరియు గొప్ప ఆశీర్వాదము గల నూతన లోకములో మానవాళిని పునఃస్థాపించుటకు దేవుడు విమోచన జలప్రళయములో నోవహును వాడుకున్నాడు. ఇంచుమించు ఇదే విధంగా, ఐగుప్తులోని ఘోరమైన హింస నుండి ఇశ్రాయేలును విడిపించుటకు మరియు ఇశ్రాయేలును వాగ్దాన భూమి అను నూతన లోకములోనికి నడిపించుటకు దేవుడు మోషేను ఎన్నుకున్నాడు. ఇశ్రాయేలు కొరకు మోషే యొక్క ఏర్పాటు నోవహు జలప్రళయమునకు ఎంత పోలిక కలిగియున్నదంటే అది దేవుని హస్తము ద్వారా కలిగింది అనుటను ఎవరు నిరాకరించలేరు.

విమోచన జలప్రళయము యొక్క వాస్తవిక అర్థమును మనము చూశాము కాబట్టి, ఆది. 9:18-10:32లో నోవహు కుమారులను గూర్చి మోషే ఇచ్చిన నివేదికను మనము చూడవలసియున్నది.

## నోవహు కుమారులు

అతడు వ్రాసిన ప్రాచీన చరిత్రలో మోషే ఈ సాహిత్యమును ఎందుకు చేర్చాడు? ఈ విషయములను ఇశ్రాయేలు దృష్టికి తీసుకువచ్చుటలో అతని ఉద్దేశ్యమేమిటి? మోషే నివేదికలోని ఈ భాగమును పరీక్షించుటకు, మనము మూడు విషయములను చూద్దాము: మొదటిగా, కనాను మీద అతడు పెట్టిన ప్రత్యేకమైన దృష్టి; రెండవదిగా, సంఘర్షణను గూర్చిన అంశము; మూడవదిగా, ఇశ్రాయేలు కొరకు ఈ ఉద్దేశముల యొక్క అంతర్భావములు. మోషే కనాను మీద పెట్టిన దృష్టిని మొదటిగా చూద్దాము.

### కనాను

నోవహు మద్యం మత్తులో నుండి లేచి హాము తనను అగౌరవపరచాడని, షేము యాపెతులు అతనిని గౌరవించారని గుర్తించాడు. ఇప్పుడు నోవహు కోపముతో హామును శపించి, ఇతర కుమారులను ఆశీర్వదించుట సమంజసముగానే అనిపిస్తుంది. కాని అలా జరగలేదు. ఆది. 9:25-27లో నోవహు సెలవిచ్చిన మాటలను పూర్తిగా వినండి:

> కనాను శపింపబడినవాడై తన సహోదరులకు దాసాను దాసుడగును అనెను.
> మరియు అతడు షేము దేవుడైన యెహోవా స్తుతింపబడునుగాక కనాను అతనికి



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> దాసుడగును. దేవుడు యాపెతును విశాలపరచును అతడు షేము గుడారములలో నివసించును అతనికి కనాను దాసుడగును అనెను (ఆది. 9:25-27).

ఈ వాక్యభాగములో మనము చూచునట్లు, షేము యాపెతు వారు చూపిన నీతిని బట్టి తగిన ప్రతిఫలములను పొందారు, కాని హామును గూర్చి అసలు ప్రస్తావించబడలేదు. బదులుగా, హాము కుమారుడైన కనాను నోవహు యొక్క శాపమును పొందుకున్నాడు.

ఈ వృత్తాంతమును మనము జాగ్రత్తగా పరిశీలన చేస్తే, హాము తన సహోదరుల కంటే భిన్నమైన పాత్రను పోషిస్తున్నట్లు కనిపిస్తుంది. క్లుప్తంగా, హాము కనానుకు తండ్రి అను విషయము మినహా అతనిలో ఏ ప్రాముఖ్యత కూడా లేదు. ఈ కథనములో మోషే హామును గూర్చి వ్రాసిన విధానమును గమనించండి. 9:18లో మనము ఇలా చదువుతాము:

> ఓడలోనుండి వచ్చిన నోవహు కుమారులు షేము హాము యాపెతనువారు; (హాము కనానుకు తండ్రి) (ఆది. 9:18).

ఇదే గుర్తింపు 9:22లో కూడా కనిపిస్తుంది:

> అప్పుడు కనానుకు తండ్రియైన హాము తన తండ్రి వస్త్రహీనుడై యుండుట చూచి (ఆది. 9:22).

అనేక విధాలుగా, హాము ఈ వృత్తాంతములో వెనుకకు జారిపోతాడు మరియు అతని కుమారుడైన కనాను షేము, యాపెతులతో ఆ స్థానమును భర్తీ చేస్తాడు.

కనాను మీద మోషే ఉంచిన విశేషమైన ఉద్ఘాటనను దృష్టిలో ఉంచుకొని, నోవహు కుమారులను గూర్చి అతడు వ్రాసిన విధానములోని రెండవ అంశమును మనము చూద్దాము — జలప్రళయం తరువాత నూతన క్రమములో సంఘర్షణ.

## సంఘర్షణ

నోవహు కుమారులపై మోషే పెట్టిన ధ్యాసలో సంఘర్షణ అను అంశము ప్రధానమైన పాత్రను పోషిస్తుంది. ఈ అంశమును ఆదమరచుట అంటే ఈ వృత్తాంతములోని ముఖ్యమైన విషయమును మరచిపోవుటయే అవుతుంది. ఆది. 9:25-27లో కూడా సంఘర్షణ అను ఆలోచన కనిపిస్తుంది:

> కనాను శపింపబడినవాడై తన సహోదరులకు దాసాను దాసుడగును అనెను. మరియు అతడు షేము దేవుడైన యెహోవా స్తుతింపబడునుగాక కనాను అతనికి దాసుడగును. దేవుడు యాపెతును విశాలపరచును అతడు షేము గుడారములలో నివసించును అతనికి కనాను దాసుడగును అనెను (ఆది. 9:25-27).

ఈ వాక్య భాగములో కనాను యొక్క శాపమును మూడుసార్లు పునరావృతం చేయుట ద్వార మోషే ఈ సంఘర్షణ యొక్క నిశ్చయతను ఎలా ఉద్ఘాటించాడో చూడండి. 25వ వచనములో, కనాను “దాసాను దాసుడు”గా, లేక అత్యంత నీచమైన దాసునిగా ఉంటాడని అతడు శపించాడు. 26వ



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వచనములో, కనాను షేముకు దాసునిగా ఉంటాడని నోవహు ప్రవచించాడు. మరియు 27వ వచనములో, కనాను యాపెతుకు కూడా బానిసగా ఉంటాడని మోషే తెలిపాడు. ఈ పునరావృతముల ద్వారా, కనానును నిశ్చయముగా తన సహోదరులు స్వాధీనపరచుకుంటారను సత్యమును మోషే ఉద్ఘాటించాడు.

అంతేగాక, ముఖ్యముగా షేము కనాను మీద జయము సాధించాడు అను విషయమును ఈ వచనములు తెలుపుచున్నవి అని గుర్తించుట కూడా చాలా ప్రాముఖ్యము. 27వ వచనములో, "యాపెతు షేము గుడారములలో నివసించును. అతనికి కనాను దాసుడగును" అను మాటలను "కనాను తనకు దాసునిగా ఉండుటకు యాపెతు షేము యొక్క గుడారములలో నివశించవలెను" అని అనువదిస్తే బాగుంటుంది. యాపెతు షేముతో కలిసి ఉన్నంత వరకే కనాను యాపెతుకు లోబడి ఉంటాడని నోవహు చెబుతునట్లు అనిపిస్తుంది. ఫలితంగా, కనానును లోపరచుకొనుటకు షేము నాయకత్వము వహించాలని మోషే నమ్మాడు.

కాబట్టి, జలప్రళయం తరువాత నూతన క్రమములో ఒక ఊహించలేని నూతన విశేషమును మోషే స్థాపించాడని ఈ వాక్యభాగములో మనము చూస్తాము. మానవ భవిష్యత్తులో షేము వారసులు కనాను వారసులను లోపరచుకొను ఒక నాటకీయమైన సంఘర్షణ జరుగుతుంది అని అతడు అర్థము చేసుకున్నాడు.

మోషే కనాను మీద పెట్టిన దృష్టి మరియు సంఘర్షణ అను అంశము వెలుగులో, పురాతన ఇశ్రాయేలు కొరకు నోవహు కుమారుల యొక్క వాస్తవిక అంతర్భావములను చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము.

## అంతర్భావములు

జలప్రళయం తరువాత అతడు నమోదు చేసిన నూతన క్రమములో మోషే ఈ సన్నివేశములను ఎందుకు చేర్చాడు? మోషే నూతన క్రమమును ఈ విధంగా వర్ణించుటకు ఒక విశేషమైన కారణము ఉంది. షేము మరియు కనాను మధ్య ఉన్న సంఘర్షణ ఇశ్రాయేలీయ పాఠకులతో సూటిగా మాట్లాడింది. ఇది వారి జీవితములలో ఒక ప్రాముఖ్యమైన కోణమును గూర్చి మాట్లాడింది.

మోషే ఉద్దేశ్యమును అర్థము చేసుకొనుటకు మూలము ఆది. 10:18-19లో కనిపిస్తుంది. కనాను వారసులలో కొందరిని గూర్చి వ్రాసిన తరువాత, మోషే ఇలా వ్రాశాడు:

> తరువాత కనానీయుల వంశములు వ్యాపించెను. కనానీయుల సరిహద్దు సీదోనునుండి గెరారుకు వెళ్లు మార్గములో గాజా వరకును, సొదొమ గొమొఱ్ఱా అద్మా సెబోయిములకు వెళ్లు మార్గములో లాషా వరకును ఉన్నది (ఆది. 10:18-19).

ఈ విశేషమైన భౌగోళిక ప్రాంతములు మోషే యొక్క ఇశ్రాయేలీయ పాఠకులకు సుపరిచితమైనవి. కనాను వారసులు, లేక కనానీయులు, ఉత్తరము నుండి దక్షిణ దిక్కు వరకు వ్యాపించిన సిదోను మరియు గాజా ప్రాంతములో, మరియు సొదొమగొమొఱ్ఱా ప్రాంతముల వరకు స్థిరపడ్డారు. వాగ్దాన దేశములో స్థిరపడిన కనాను వారసులపై మోషే విశేషమైన దృష్టిని పెట్టాడు. దేవుని ద్వారా విశేషముగా



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

పిలువబడిన షేము వారసుల దేశముగా, ఇశ్రాయేలు ప్రజలు కనానీయుల దేశములోనికి ప్రవేశించి దానిని స్వాధీనము చేసుకోవాలి.

కాబట్టి నోవహు కుమారులను గూర్చి మోషే ఇచ్చిన కథనము కేవలం మునుపు జరిగిన సంఘటనలను తెలియపరచుటకు మాత్రమే రూపించబడలేదని మనము చూస్తాము. దేవుడు ప్రాచీన చరిత్రలో నిర్ణయించిన విధముగా, స్వాధీనపరచుకొనుటకు ముందుకు సాగమని ఇశ్రాయేలును పురికొల్పుటకు మోషే ఇచ్చిన పిలుపుకు సందర్భముగా ఉండునట్లు ఇది రూపించబడింది. ఫలితంగా, కనాను దేశమును స్వాధీనపరచుకొను విషయములో మోషేను మునుపు ప్రతిఘటించిన ఇశ్రాయేలీయులు కేవలం మోషేను మాత్రమే ఎదురించలేదు. వాస్తవానికి వారు దేవుని ప్రణాళికను, అనగా జలప్రళయం తరువాత లోకము కొరకు దేవుడు స్థాపించిన క్రమమును ప్రతిఘటించారు.

జలప్రళయ కథనము మరియు నోవహు కుమారుల యొక్క కథనము వాస్తవిక ఇశ్రాయేలీయ పాఠకులకు ఏ విధంగా అనువర్తించబడినదో చూశాము గనుక, ఇప్పుడు మన మూడవ అంశమును చూచుటకు సిద్ధముగా ఉన్నాము: ఆది. 11:1-9లో బాబెలు పరాజయమును గూర్చి వ్రాయుచున్నప్పుడు మోషే కలిగియుండిన వాస్తవిక ఉద్దేశము.

## బాబెలు యొక్క పరాజయము

బాబెలు పరాజయమును గూర్చిన వృత్తాంతమును ఇశ్రాయేలీయులు తమ జీవితములకు ఏ విధముగా అనువర్తించుకోవాలని మోషే కోరాడో గ్రహించుటకు, ఈ వాక్య భాగములోని మూడు విషయములను మనము చూద్దాము: మొదటిగా, పట్టణమును మోషే వర్ణించిన విధానం; రెండవదిగా, యెహోవా జయమును గూర్చి అతని వర్ణన; మూడవదిగా, వారు వాగ్దాన దేశమునకు ప్రయాణించుచుండగా ఇశ్రాయేలీయుల కొరకు అంతర్భావములు. మొదటిగా పట్టణమును గూర్చిన వర్ణనను చూద్దాము.

### పట్టణము

బాబెలు అని పిలువబడిన పట్టణము యొక్క పేరు తరువాత బబులోను అని పిలువబడిన పట్టణమునకు సాదృశ్యంగా ఉన్నదని మనము గమనించాలి. మోషే కాలము నాటికి, బబులోను పట్టణము పురాతన పశ్చిమ ఆసియాలో సుపరిచితమైన పట్టణముగా ఉండేది. అది అనేక సంవత్సరముల వరకు నాగరికతకు కేంద్రముగా ఉండేది, మరియు దాని ఖ్యాతి బహుగా వ్యాపించింది. జలప్రళయం తరువాత బాబెలు అను స్థలమును గూర్చి మోషే వ్రాసినప్పుడు, తన ఇశ్రాయేలీయ పాఠకులు వెంటనే ఈ స్థలమును గూర్చి గొప్ప పట్టణ కేంద్రము యొక్క ప్రాచీన ఆరంభముగా గుర్తించియుంటారు.

### జయము

ఈ గొప్ప ప్రాచీన పట్టణము మీద యెహోవా పొందిన జయమును మోషే వర్ణించిన విధానము ఆది. 11:1-9లోని రెండవ ప్రాముఖ్యమైన విషయముగా ఉన్నది. ఈ వృత్తాంతములో అనేక చోట్ల, బాబెలు నివాసుల యొక్క దృక్పథములను తన వాస్తవిక దృక్పథముతో వ్యత్యాసపరుస్తు మోషే దేవుని జయము



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

యొక్క వైభవమును కనుపరచాడు. ఉదాహరణకు, చెదిరిపోవుట, లేక హెబ్రీ భాషలో క్రియా పదమైన పుట్స్ (פוץ) అను పదమును మోషే ఉపయోగించిన విధానమును చూడండి. ఒక వైపున, బాబెలు వాసులు తాము చెదిరిపోతామేమో అనే భయమును కలిగియుండిరి. వారు "భూమియందంతట చెదిరిపోకుండ ఉండుటకు" ఒక పట్టణమును కట్టారని 11:4లో మనము కనుగొంటాము.

కాని దీనికి భిన్నంగా, వారు ఏమి జరగకూడదని కోరారో దేవుడు దానినే చేశాడని మోషే రెండు సార్లు నివేదించాడు. ఆది. 11:8లో మనము ఈ మాటలను చదువుతాము:

> **ఆలాగు యెహోవా అక్కడ నుండి భూమియందంతట వారిని చెదరగొట్టెను (ఆది. 11:8)**

మరొకసారి 11:9లో మనము ఇలా చదువుతాము:

> **అక్కడ నుండి యెహోవా భూమియందంతట వారిని చెదరగొట్టెను (ఆది. 11:9).**

చాలాసార్లు పాత నిబంధనలో, "చెదిరిపోవుట" అను పదమునకు యుద్ధములో చిత్తుగా ఓడిపోవుట అనే ఒక ప్రతికూల అర్ధము ఉండేది. తమ విరోధులు వారిని ఓడించి, వారు పారిపోవుచుండగా వారిని హతమార్చుచున్నప్పుడు ఓటమిపాలైన సైనికులు చెదిరిపోయేవారు. ఈ వృత్తాంతములో కూడా ఇదే అర్ధము కనబడుతుంది. మోషే ఈ వృత్తాంతమును యెహోవా యొక్క అజేయమైన విజయముగా ప్రస్తుతించాడు. బాబెలు పట్టణము మీద యుద్ధము చేయుటకు, మరియు పారిపోవుచున్న దాని నివాసులను భూమియందంతట చెదరగొట్టుటకు యెహోవా తన పరలోక సమూహములను పిలిచాడు.

మోషే తన దృక్పథమును బాబెలు నివాసుల దృక్పథముతో వ్యత్యాసపరచిన మరొక మార్గము పట్టణము మరియు దాని గోపురము యొక్క పరిమాణమును గూర్చినదైయున్నది. ఆదికాండము 11:4 ప్రకారం, బాబెలు నివాసులు తమ దేవతలు నివసించు ఆకాశమును అంటు గోపురమును కోరారు. అయితే మోషే ఈ ఆలోచనను ఎగతాళి చేశాడు. బదులుగా, ఆది 11:5లో అతడు ఇలా వ్రాశాడు:

> **యెహోవా నరుల కుమారులు కట్టిన పట్టణమును గోపురమును చూడ దిగి వచ్చెను (ఆది. 11:5).**

ఇక్కడ "దిగి వచ్చెను" అని అనువదించబడిన హెబ్రీ పదమైన యరద్ కు *(יָרַד)* ఈ వృత్తాంతములో ఒక విశేషమైన అర్ధము ఉన్నది. దేవుడు కేవలం పట్టణము చూసి విడిచిపెట్టలేదు; ఆయన పట్టణములోనికి ఊరకనే రాలేదు కూడా. బదులుగా, బాబెలు నివాసులు ఆకాశములను తాకు ఒక గోపురమును నిర్మించాలని ఆశించగా, పట్టణమును కేవలం చూడడానికే దేవుడు ఆకాశము నుండి దిగిరావలసి వచ్చిందని మోషే సూచించాడు. కాబట్టి బాబెలు నివాసుల యొక్క ఉద్దేశమును మోషే ఎగతాళి చేశాడు. యెహోవా దృష్టిలో, ఈ పట్టణము ఒక చిన్న ధూళి రేణువు వంటిది మాత్రమే.

చివరిగా, బాబెలు యొక్క పరాజయము మోషే ఈ పురాతన పట్టణము యొక్క ఖ్యాతిని అపహాస్యము చేయు విధంగా ఎలా చేసిందో మనము గమనించాలి. ఆ పట్టణములోని నివాసులు దానికి బాబెలు అనే పేరును పెట్టారు. మెసొపొతమియ భాషలలో, *బాబెలు* అను పదమునకు "దేవుని యొద్దకు

ద్వారము” అని అర్థము. వారు నిర్మిస్తున్న జిగ్గురాట్ లేక ఆలయము దేవతల యొద్దకు ద్వారముగా ఉన్నదని, ఆకాశముల శక్తుల ద్వారా భద్రపరచబడినట్లు వారు నమ్మారని ఈ పేరు తెలియపరుస్తుంది.

అయితే పట్టణము యొక్క పేరు విషయములో మోషే మరొక దృక్కోణమును కలిగియుండెను. యెహోవా బాబెలును చిత్తుగా ఓడించాడు కాబట్టి, ఆ పట్టణము నిశ్చయముగా దేవుని యొద్దకు ద్వారము కాదు. కాబట్టి, ఆ పేరునకు అర్థము ఏమిటి? మోషే ఇచ్చిన ఒక అపహాస్యపు జవాబును ఆది. 11:9లో చూస్తాము.

> దానికి బాబెలు అను పేరు పెట్టిరి; ఎందుకనగా అక్కడ యెహోవా భూజనులందరి భాషను తారుమారుచేసెను (ఆది. 11:9).

ఈ వచనములో మోషే యొక్క అపహాస్యమును అర్థము చేసుకొనుటకు, అతడు రెండు హెబ్రీ పదముల యొక్క ధ్వనులను ఏ విధంగా ఉపయోగించాడో మనము గ్రహించాలి. మొదటిగా అతడు అంటాడు, “దానికి బాబెలు అను పేరు అందుకే పెట్టారు.” “బాబెలు” అను మాటకు హెబ్రీ పదము *బాబెల్* (בָּבֶל), ఇది ఆ స్థలము యొక్క మెసొపొతమియ పేరునకు హెబ్రీ వెర్షన్ అయ్యున్నది. దేవుడు అక్కడ మానవ భాషను తారుమారు చేశాడు కాబట్టి పట్టణమునకు ఆ పేరు పెట్టబడినదని మోషే వివరించాడు. “తారుమారు” అని అనువదించబడిన హెబ్రీ పదము *బలాల్* (בָּלַל), ఇది *బబెల్* అను హెబ్రీ పదములానే వినబడుతుందిగాని మోషే ఇక్కడ కొంత అపహాస్యమును జోడించాడు. ఆ పురాతన పట్టణము బాబెలు అని పిలువబడుటకు అసలు కారణం *బలాల్* లేక అక్కడ జరిగిన తారుమారు అని అతడు దానిని ధిక్కరించాడు. కాబట్టి, అది దేవుని యొద్దకు ద్వారమైయున్నందువలన కాదుగాని, అది తారుమారు, అనగా సర్వలోకము తారుమారు చేయబడిన స్థలము కాబట్టి మోషే దృష్టికోణములో “బాబెలు” అను పేరు ఈ స్థలమునకు తగినదే. ఈ అపహాస్యము ద్వారా, తన దినములలో బాబెలుకు ఉన్న గొప్ప ఖ్యాతిని మోషే బొత్తిగా కించపరచాడు. ప్రాచీన చరిత్రలోని మహాగొప్ప పట్టణమును అపహాస్యము పాలు చేసిన తమ దేవుడైన యెహోవా యొక్క విజయమును గూర్చి వివరిస్తు అతడు ఇశ్రాయేలీయులను ఒక ఆనందభరితమైన నవ్వులోనికి నడిపించాడు.

పట్టణము మరియు యెహోవా యొక్క జయమును దృష్టిలో ఉంచుకొని, ఇశ్రాయేలు ప్రజలు వాగ్దాన దేశము వైపుకు పయనించుచుండగా వారి జీవితములకు ఈ వృత్తాంతము యొక్క అంతర్భావములను చూచుటకు సిద్ధముగా ఉన్నాము.

## అంతర్భావములు

మనకు తెలిసిన విధముగానే, కాదేషు బర్నేయలో మోషే కనానులోనికి వేగులవారిని పంపగా వారు ఒక చెడ్డ సాక్ష్యమును తెచ్చారు. కనానులోని శక్తులు మహా గొప్పవిగా ఉన్నందున ఇశ్రాయేలు కనాను దేశమును స్వాధీనపరచుకొనలేదని వారు తెలియజేశారు. ఫలితంగా, ఇశ్రాయేలీయులు స్వాధీనపరచుకొను పనిని నిలిపివేసి తదుపరి నలుబది సంవత్సరములను అరణ్యములో తిరుగుచు గడిపారు. తరువాత తరము వారు పెద్దవారైన తరువాత మాత్రమే మోషే ఇశ్రాయేలును కనాను వైపుకు మరొకసారి నడిపించగలిగాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఈ చెడ్డ సాక్ష్యముల యొక్క ఒక కోణము ప్రాచీన బాబెలు పొందిన పరాజయము యొక్క ప్రాముఖ్యతను అర్థము చేసుకొనుటలో తోడ్పడుతుంది. ద్వితీ. 1:28లో నివేదించబడినట్లు కనాను పట్టణములను గూర్చి వేగులవారు ఏమి చెప్పారో వినండి:

> **అక్కడి జనులు మనకంటె బలిష్ఠులును ఎత్తరులునై యున్నారు; ఆ పట్టణములు గొప్పవై ఆకాశమునంటు ప్రాకారములతో నున్నవి (ద్వితీ. 1:28).**

దురదృష్టవశాత్తు, ఈ వచనము యొక్క అనేక ఆధునిక అనువాదములు కనాను పట్టణములను గూర్చిన ఈ వర్ణన మరియు బాబెలు గోపురమును గూర్చిన వర్ణనకు మధ్య పోలికను వెలికితీయుటలో విఫలమవుతాయి. వేగులవారు "ఆకాశమునంటు ప్రాకారములను" గూర్చి మాట్లాడినప్పుడు, "ఆకాశము" అను మాట కొరకు ఉపయోగించిన హెబ్రీ పదము షమయిమ్ (*שָׁמַיִם*), ఇది చాలాసార్లు "పరలోకం" అని అనువదించబడుతుంది. వాస్తవానికి, ఆదికాండము 11:4లో "ఆకాశమునంటు శిఖరముగల ఒక గోపురము" అని బాబెలు గోపురము వర్ణించబడినప్పుడు ఉపయోగించిబడిన అదే పదము ఇక్కడ ఉపయోగించబడింది. ఈ రెండు సందర్భాలలో, పట్టణములు ఆకాశమునంటునంత ప్రాకారములు కలిగినవి కాబట్టి అవి జయించజాలనివి అనే అర్థము ఇవ్వబడింది.

ఈ విధంగా మోషే ప్రాచీన పట్టణమైన బాబెలు మరియు కనాను పట్టణములకు మధ్య ఒక పోలికను చూపాడు. బాబెలు గోపురమును కట్టిన ప్రజలు తమ జిగ్గురాట్ లేక ఆలయము ఆకాశమును తాకింది అని అనుకున్న విధముగానే, కనాను పట్టణము చుట్టూ ఉన్న ప్రాకారములు ఆకాశమును తాకాయని ఇశ్రాయేలీయులు తలంచారు. బాబెలు పట్టణము మరియు కనాను పట్టణముల మధ్య ఉన్న ఈ పోలిక మోషే యొక్క ఉద్దేశమును వెలుగులోనికి తెస్తుంది. సులువుగా చెబితే, ఇశ్రాయేలు ప్రజల ఎదుట ఉన్న కనాను పట్టణములు ఆకాశమును తాకినట్లు అనిపించాయి, కాని అవి యెహోవా శక్తికి ఏ మాత్రమును సరిపోల్చబడినవిగా లేవు. ప్రాచీన దినములలో, దాని గోపురము యొక్క శిఖరము ఆకాశమునంటు విధముగా ఉండాలని తలంచిన మానవాళికి తెలిసిన మహా గొప్ప పట్టణమునకు విరోధముగా యెహోవా లేచాడు. అయినను, కనాను పట్టణములన్నిటిలో గొప్పదైన ఈ ప్రాచీన పట్టణమును యెహోవా నాశనము చేశాడు.

ప్రాచీన జలప్రళయం ద్వారా దేవుడు మానవ జాతిని ఒక నూతన క్రమములోనికి నడిపిన విధంగానే, ఆయన ఇశ్రాయేలును ఐగుప్తు నుండి విడిపించాడు. షేము మరియు కనాను మధ్య దేవుడు సంఘర్షణను నిర్ధారించిన విధముగానే, మోషే ఇశ్రాయేలును కనానీయుల భూమి వైపుకు నడిపించాడు. మరియు దేవుడు మహా పట్టణమైన బాబెలును జయించిన విధముగానే, ఆయన శీఘ్రమే ఇశ్రాయేలుకు కనాను పట్టణముల మీద జయమును ఇవ్వబోవుచుండెను. ప్రాచీన చరిత్రలోని ఈ అధ్యాయములలో, మోషే వెనుక వాగ్దాన దేశమునకు నడచుట అంటే సరైన దిశలో నడచుటయే అని ఇశ్రాయేలు ప్రజలు అర్థము చేసుకొనియుంటారు.

ఇప్పటి వరకు, ఆది. 6:9-11:9లో మోషే ఇచ్చిన నివేదిక యొక్క సాహిత్య నిర్మాణమును మరియు వాస్తవిక అర్థమును మనము చూశాము. ఇప్పుడు మనము మూడవ ప్రశ్నను అడుగుటకు సిద్ధముగా ఉన్నాము: ఈ సాహిత్యమును మన నేటి జీవితములకు అనువర్తించుకొనగల కొన్ని మార్గములు ఏవి?



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# ఆధునిక అనువర్తన

మనము ఇంతకు ముందు చేసినట్లే, ఆధునిక అనువర్తనకు సంబంధించిన ప్రశ్నను క్రీస్తు రాజ్యము యొక్క మూడు దశలను క్రొత్త నిబంధన వర్ణించు విధానమును అనుసరిస్తు చూద్దాము. విమోచన జలప్రళయం మరియు ఫలితంగా ఏర్పడిన నూతన క్రమము క్రీస్తు యొక్క మొదటి రాకడలో రాజ్యము యొక్క ఆరంభమునకు ఎలా అనువర్తించబడతాయో మొదట చూద్దాము. తరువాత ఈ విషయములు సంఘ చరిత్ర అంతటిలో రాజ్యము యొక్క కొనసాగింపుకు ఏ విధంగా అన్వయించబడతాయో చూద్దాము. చివరిగా, ప్రాచీన చరిత్రలోని ఈ భాగమును క్రొత్త నిబంధన క్రీస్తు మహిమలో తిరిగివచ్చినప్పుడు కలుగు రాజ్య నెరవేర్పుకు ఏ విధంగా అనువర్తిస్తుందో పరీక్షిద్దాము.

మోషే వ్రాసిన ప్రాచీన చరిత్ర యొక్క చివరి అధ్యాయములను మనము ఈ విధముగా పరీక్షించుచుండగా, మోషే ఇశ్రాయేలు కొరకు కలిగియుండిన వాస్తవిక ఉద్దేశ్యమును క్రొత్త నిబంధన క్రీస్తు రాజ్యము యొక్క మూడు దశలకు, అనగా భూత, వర్తమాన, భవిష్యత్ కాలములో ఆయన చేసిన కార్యములకు అన్వయిస్తుంది అని మనము కనుగొంటాము. క్రీస్తు యొక్క మొదటి రాకడ వెలుగులో క్రొత్త నిబంధన ఈ అంశములను ఏ విధంగా గుర్తిస్తుందో మొదట చూద్దాము.

## ఆరంభము

రాజ్యము యొక్క ఆరంభములో, ఆదికాండము 6:9-11:9లో మోషే ఉద్ఘాటించిన అంశములకు అనుగుణంగా ఉన్న విధముగా క్రీస్తు తన ప్రజల కొరకు గొప్ప రక్షణను సంపాదించాడు. ఈ సంబంధమును మనము కనీసం రెండు విధాలుగా చూడవచ్చు: క్రీస్తు మధ్యవర్తిత్వం వహించిన నిబంధన, మరియు ఆయన సాధించిన విజయం.

### నిబంధన

ఒక వైపున, తన ప్రజలను దేవుని తీర్పు నుండి విమోచించిన నిబంధన ద్వారా క్రీస్తు తన ప్రజలకు విమోచనను తెచ్చాడు. మనము ఇంతకు ముందు చూసినట్లు, నిబంధనకు మధ్యవర్తిగా నోవహు ఒక విశేషమైన పాత్రను పోషించాడు, మరియు తన పరిచర్యను గూర్చి ఇశ్రాయేలుకు వివరించుచున్నప్పుడు మోషే ఈ సత్యమును వారికి జ్ఞాపకము చేశాడు. ఇదే విధముగా, భూమి మీదికి వచ్చినప్పుడు క్రీస్తు నూతన నిబంధనకు మధ్యవర్తిత్వం వహించాడు కాబట్టి క్రీస్తు మన విమోచకుడు అని క్రొత్త నిబంధన బోధిస్తుంది.

చాలాసార్లు, దేవుని ప్రజలు దైవిక తీర్పులో ఉన్నప్పుడు క్రీస్తు ఈ లోకమునకు వచ్చాడు అని గ్రహించుటలో క్రైస్తవులు విఫలమవుతారు. ఇశ్రాయేలు అంత అఘోరముగా పాత నిబంధన నిబంధనలను ఉల్లంఘించినది కాబట్టి, క్రీ.పూ. 586లో బబులోనీయులు యెరూషలేమును నాశనం చేశారు మరియు ఇశ్రాయేలు అన్యరాజ్య ఆధిపత్యము నుండి ఎన్నడు పూర్తిగా కోలుకోలేదు. కాని, భవిష్యత్తులో నూతన నిబంధనను స్థాపించుట ద్వారా దేవుడు ప్రజలను చెర అను అగ్నిలో నుండి విమోచిస్తాడని యిర్మీయా ప్రవక్త ప్రవచించాడు. యిర్మీయా 31:31లో ప్రవక్త ఇలా ప్రకటించాడు:

> ఇదిగో నేను ఇశ్రాయేలువారితోను యూదావారితోను క్రొత్త నిబంధన చేయు దినములు వచ్చుచున్నవి; ఇదే యెహోవా వాక్కు (యిర్మీయా 31:31).

చాలా మంది క్రైస్తవులకు తెలిసినట్లుగానే, ఈ నూతన నిబంధనకు మధ్యవర్తిగా యేసు ఈ భూమి మీదికి వచ్చాడని క్రొత్త నిబంధన బోధిస్తుంది. అంతిమ భోజనము యొద్ద తన శిష్యులతో మాట్లాడినప్పుడు యేసు తన పాత్రను స్వయంగా గుర్తించాడు. లూకా 22:20లో మనము చదువునట్లు, ఆయన వారితో ఇలా అన్నాడు:

> ఈ గిన్నె మీ కొరకు చిందింపబడుచున్న నా రక్తము వలననైన క్రొత్త నిబంధన (లూకా 22:20).

దైవిక నిబంధన యొక్క మధ్యవర్తిగా నోవహు తీర్పులో నుండి విడిపించిన విధముగానే, రాజ్యము యొక్క ఆరంభములో యేసు తాను సిలువ మీద కార్చిన రక్తము ద్వారా నూతన నిబంధనకు మధ్యవర్తిగా ఉండి తనను నమ్మినవారిని విడిపించాడని మనము చూస్తాము.

### జయము

నూతన నిబంధనను తెచ్చుటతో పాటుగా, యేసు యొక్క భూలోక పరిచర్య పరిశుద్ధ యుద్ధములో జయము అను అంశమును నెరవేర్చింది. జలప్రళయం తరువాత నూతన క్రమములో భాగముగా మోషే పరిశుద్ధ యుద్ధము అనే అంశము మీద దృష్టిపెట్టాడు. కనానును స్వాధీనపరచుకొనుటకు ఇశ్రాయేలు ముందుకు సాగాలని లోకము యొక్క నూతన క్రమము కోరిందని అతడు స్థాపించాడు, మరియు వారికి గొప్ప జయము కలుగుతుంది అనే నిశ్చయతను ఇచ్చాడు. పోల్చి చూస్తే, రాజ్యము యొక్క ఆరంభములో క్రీస్తు పొందిన విజయమును గూర్చి కొలస్సీ. 2:15లో పౌలు వర్ణించిన విధానమును వినండి:

> ఆయనతోకూడ మిమ్మును జీవింపచేసెను; ఆయన ప్రధానులను అధికారులను నిరాయుధులనుగాచేసి, సిలువచేత జయోత్సవముతో వారిని పట్టి తెచ్చి బాహాటముగా వేడుకకు కనుపరచెను (కొలస్సీ. 2:15).

ఇక్కడ మనము చూచుచున్నట్లు, మొదటి రాకడలో యేసు సాధించిన విజయము రాజకీయమైనది కాదుగాని, ఆత్మీయమైనది. యేసు మరణ పునరుత్థానములు ఆయన దినములలో లోకమును ఏలుబడి చేసిన దుష్ట శక్తులు మరియు ఆత్మీయ అధికారముల యొక్క పరాజయమును ఆరంభించాయి. యెహోవా ప్రాచీన పట్టణమైన బాబెలును అపహాస్యము చేసినట్లు, తరువాత కనానులోని గొప్ప పట్టణములను నాశనము చేసినట్లు ఆయన విమోచన కార్యము వాటిని బహిరంగముగా అపహాస్యము చేసింది.

ఈ భావనలో, తన నూతన నిబంధన ద్వారా యేసు జయమును మాత్రమే పొందలేదుగాని, తన మరణ పునరుత్థానముల ద్వారా ఆయన ఆత్మీయ చీకటి శక్తుల మీద విజయమును కూడా పొందాడు. క్రీస్తు అనుచరులు క్రీస్తు యొక్క భూలోక పరిచర్యను ఆదికాండములో చాలా కాలం క్రితం వాగ్దానము చేయబడిన అంతిమ విజయమునకు ఆరంభముగా గుర్తిస్తారు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మనము ఊహించు విధముగానే, ఆదికాండము 6:9-11:9లోని అంశములను క్రొత్త నిబంధన కేవలం క్రీస్తు యొక్క మొదటి రాకడకు మాత్రమే అనువర్తించదు. అవి నేడు మనము నివసించుచున్న కాలమైన రాజ్యము యొక్క కొనసాగింపునకు కూడా అనువర్తించబడతాయి.

## కొనసాగింపు

క్రీస్తు యొక్క మొదటి మరియు రెండవ రాకడలకు మధ్య ఉన్న కాలమును క్రొత్త నిబంధన మోషే ప్రాచీన చరిత్రలోని చివరి అధ్యాయములకు కనీసం రెండు విధాలుగా అనువర్తిస్తుంది. ఈ దృక్కోణములు క్రైస్తవ జీవితములోని బాప్తిస్మము మరియు ఆత్మీయ యుద్ధము యొక్క ప్రాముఖ్యతతో సూటిగా అనుబంధం కలిగియున్నాయి. మనము ఈ యుగములో క్రైస్తవ జీవితమును జీవించుచుండగా, నోవహు జలప్రళయం యొక్క ప్రాముఖ్యతను మరియు ఆ జలప్రళయం తరువాత యేర్పరచబడిన నూతన క్రమమును కనుగొంటాము.

### బాప్తిస్మము

ప్రత్యేకముగా ఒక క్రొత్త నిబంధన వాక్యభాగము నోవహు దినములలోని జలప్రళయమునకు పోలికగా బాప్తిస్మమును వర్ణిస్తుంది. 1 పేతురు 3:20-22లో అపొస్తలుడైన పేతురు వ్రాసిన మాటలను వినండి:

> దేవుని దీర్ఘశాంతము ఇంక కనిపెట్టుచుండినప్పుడు పూర్వము నోవహు దినములలో ఓడ సిద్ధపరచబడుచుండగా, ... ఆ ఓడలో కొందరు, అనగా ఎనిమిది మంది నీటిద్వారా రక్షణపొందిరి. దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది; అదేదనగా శరీరమాలిన్యము తీసివేయుట కాదుగాని యేసుక్రీస్తు పునరుత్థాన మూలముగా దేవుని విషయము నిర్మలమైన మనస్సాక్షినిచ్చు ప్రత్యుత్తరమే. ఆయన పరలోకమునకు వెళ్లి దూతలమీదను అధికారుల మీదను శక్తులమీదను అధికారము పొందినవాడై దేవుని కుడిపార్శ్వమున ఉన్నాడు (1 పేతురు 3:20-22).

ఈ అసాధారణమైన వాక్య భాగములో, రాజ్యము యొక్క కొనసాగింపులో ప్రతి వ్యక్తి యొక్క రక్షణ అనుభవమును పేతురు నోవహు దినములలోని జలప్రళయముతో సూటిగా పోల్చాడు. నోవహు మరియు అతని కుటుంబము నీటి ద్వారా రక్షింపబడిరి అని తెలియజేస్తూ అతడు ఆరంభించాడు. నీటిలో నుండి వారు పొందిన విమోచన మానవాళి నూతనపరచబడిన ఆశీర్వాద లోకములోనికి ప్రవేశించుటకు ఒక మార్గమును తెరచింది.

బాప్తిస్మము మీద దృష్టిపెట్టుట ద్వారా నోవహు జలప్రళయం మరియు క్రైస్తవ జీవితమునకు మధ్య పేతురు ఒక సూటైన అనుబంధమును స్థాపించాడు అని కూడా గమనించండి. నోవహు దినములలోని నీరు క్రైస్తవ బాప్తిస్మములోని నీటికి చిహ్నముగా ఉన్నాయి లేక ఎదురుచూశాయి అని అతడు చెప్పాడు. ఈ పాఠంలో ఇంతకు ముందు మనము చూసినట్లు, మోషే యెర్ర సముద్రము గుండా వెళ్లుట ఐగుప్తు బానిసత్వమును తీసివేసి ఇశ్రాయేలు దేశమునకు నూతన ఆరంభమును కలిగించినట్లే, నోవహు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దినములలోని నీరు లోకములోని ఘోరమైన భ్రష్టత్వమును శుద్ధి చేసి నూతన ఆరంభమునకు మార్గమును తెరిచింది. ఇదే విధముగా, బాప్తిస్మములోని నీరు విశ్వాసుల పాపములను కడిగి క్రీస్తులో నిత్య జీవము అను నూతన ఆరంభమును అనుగ్రహిస్తుంది.

బాప్తిస్మము దేవుని ఎదుట మంచి మనస్సాక్షిని గూర్చిన ప్రతిజ్ఞ అను భావనలోనే రక్షిస్తుంది అని 1 పేతురు 3:21 తెలియజేస్తుంది అని గుర్తించుటలో మనము జాగ్రత్తవహించాలి. మరొక మాటలో, బాప్తిస్మము సమయములో కేవలం నీటితో కడుగుకొనుట మాత్రమే ఎవరిని రక్షించలేదు. బదులుగా, బాప్తిస్మము క్షమించబడిన హృదయము చేయు ప్రతిజ్ఞగా మరియు క్రీస్తునందు విశ్వాసము ద్వారా పాపము నుండి శుద్ధీకరణగా మాత్రమే రక్షణకు చిహ్నముగా ఉన్నది. కాబట్టి నోవహు జలప్రళయములో నుండి నూతన లోకములోనికి తేబడిన విధముగానే రక్షింపబడు విశ్వాసము ద్వారా ఒక వ్యక్తి క్రీస్తు యొద్దకు వచ్చిన ప్రతిసారి, అతడు లేక ఆమె బాప్తిస్మమను శుద్ధీకరణ నీటిలో నుండి నూతన జీవితములోనికి నడిపించబడతారు అని ఉద్ఘాటిస్తూ నోవహు దినములలోని విమోచన జలప్రళయమును క్రొత్త నిబంధన రాజ్యము యొక్క కొనసాగింపుకు అన్వయిస్తుంది.

## ఆత్మీయ యుద్ధము

అయితే, మనము ఇంతకు ముందు చూసినట్లు, నోవహు దినములలోని నీరు మానవాళిని పరిశుద్ధ యుద్ధములోనికి నడిపింది అని మోషే యొక్క ప్రాచీన చరిత్ర సూచిస్తుంది. కనానును స్వాధీనపరచుకొనుటకు ముందుకు సాగుతూ ఇశ్రాయేలు ఈ నూతన క్రమమును అనుసరించాలని ప్రోత్సహించుటకు మోషే ఈ సత్యమును ఉద్ఘాటించాడు. అదే విధంగా, ప్రతి విశ్వాసి ఎదుర్కొను ఆత్మీయ యుద్ధమును వర్ణిస్తు క్రొత్త నిబంధన ఈ బోధను రాజ్యము యొక్క కొనసాగింపుకు అనువర్తిస్తుంది. ఎఫెసీ. 6:11-12లో పౌలు ఈ విషయమును గూర్చి మాట్లాడుతున్న విధమును చూడండి:

> మీరు అపవాది తంత్రములను ఎదిరించుటకు శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి. ఏలయనగా మనము పోరాడునది శరీరులతో కాదు, గాని ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకారసంబంధులగు లోక నాథులతోను, ఆకాశమండలమందున్న దురాత్మల సమూహములతోను పోరాడుచున్నాము (ఎఫెసీ. 6:11-12).

క్రైస్తవులు నేడు దుష్టత్వముతో యుద్ధము చేయుచున్నారని ఇది మరియు ఇతర క్రొత్త నిబంధన వాక్యభాగములు స్పష్టముగా బోధించుచున్నవి. దురదృష్టవశాత్తు, మోషేను అనుసరించిన ఇశ్రాయేలీయులు కనానును స్వాధీనపరచుకొనుటలో విఫలమైనట్లు నేడు అనేకమంది క్రైస్తవులు తమ ఆత్మీయ జీవితాలలోని ఈ కోణములను హత్తుకొనుటలో విఫలమవుతారు. కాని క్రొత్త నిబంధన దృష్టికోణము చాలా స్పష్టముగా ఉన్నది. ఆ ఆత్మీయ యుద్ధములో మనము పాలుపంచుకోవాలి. ఎఫెసీ 6:13లో పౌలు చెబుతున్నట్లు:

> అందుచేతను మీరు ఆపద్దినమందు వారిని ఎదిరించుటకును, సమస్తము నెరవేర్చినవారై నిలువబడుటకును శక్తిమంతులగునట్లు, దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి (ఎఫెసీ. 6:13).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మనము దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకుంటే, ఆత్మీయ యుద్ధములో మనము జయమును పొందుతాము.

జలప్రళయము ద్వారా నోవహు విమోచనను మరియు బాప్తిస్మము ద్వారా మనము పొందిన విమోచనను క్రొత్త నిబంధన పోల్చుచున్నట్లే, ప్రాచీన లోకము యుద్ధము చేయుటకు ఇవ్వబడినట్లే, క్రైస్తవ బాప్తిస్మము ద్వారా మన జీవితములలో అనుదినము ఆత్మీయ యుద్ధమును చేయుటకు మనము ఇవ్వబడితిమి అని మనము చూశాము.

## నెరవేర్పు

ప్రాచీన చరిత్రలోని చివరి అధ్యాయములను క్రొత్త నిబంధన రాజ్యము యొక్క ఆరంభము మరియు కొనసాగింపుకు అనువర్తించిన విధానము వెలుగులో, రాజ్యము యొక్క నెరవేర్పు కూడా నోవహు జలప్రళయం మరియు నూతన ప్రాచీన క్రమములోని యుద్ధము దృష్ట్యా వర్ణించబడింది అని కనుగొనుట ఆశ్చర్యమును కలిగించదు.

### అంతిమ ఉపద్రవము

మహిమలో క్రీస్తు యొక్క రాకడను అంతిమ ఉపద్రవము మరియు అంతిమ యుద్ధము అని వర్ణించుట ద్వారా క్రొత్త నిబంధన రచయితలు ఈ పోలికలను చేశారు. 2 పేతురు 3వ అధ్యాయములో నోవహు కాలములోని ప్రాచీన జలప్రళయమునకు మరియు మహిమలో క్రీస్తు యొక్క రాకడకు మధ్య ఒక స్పష్టమైన అనుబంధమును చూస్తాము. 3-6 వచనములలో పేతురు తన చర్చను ఆరంభించిన విధానమును వినండి.

> అంత్య దినములలో అపహాసకులు అపహాసించుచువచ్చి, తమ స్వకీయ దురాశలచొప్పున నడుచుకొనుచు, ఆయన రాకడను గూర్చిన వాగ్దాన మేమాయెను? పితరులు నిద్రించినది మొదలుకొని సమస్తమును సృష్టి ఆరంభముననున్నట్టే నిలిచియున్నదే అని చెప్పుదురని మొదట మీరు తెలిసికొనవలెను. ఏలయనగా పూర్వమునుండి ఆకాశముండెననియు, నీళ్లలో నుండియు నీళ్లవలనను సమకూర్చబడిన భూమియు దేవుని వాక్యమువలన కలిగెననియు వారు బుద్ధిపూర్వకముగా మరతురు. ఆ నీళ్లవలన అప్పుడున్న లోకము నీటివరదలో మునిగి నశించెను (2 పేతురు 3:3-6).

ఈ వాక్యభాగములో, యేసు తిరిగిరాడు అని చెప్పుటకు ప్రకృతి క్రమములోని సమభావమును ఎత్తి చూపి ఎగతాళి చేయువారిని పేతురు సరిచేశాడు. సృష్టి కాలము నుండి సమస్తము ఒకే విధముగా ఉండెను అని వారు నమ్మారు. దేవుడు దానిని ఆరంభములో చేసిన విధానములో నుండి లోకముకు ఏది కూడా అంతరాయము కలిగించలేదు. మరియు ఏది కూడా ఎన్నడూ మారలేదు కాబట్టి, ఇక ఏది కూడా మార్పు చెందదు అని వారు నమ్మారు.

కాని ఇది తప్పు అని రుజువు చేయుటకు పేతురు మోషే వ్రాసిన నోవహు జలప్రళయ వృత్తాంతమును జ్ఞాపకము చేశాడు. దేవుడు ఆదియందు లోకమును నీటిలో నుండి సృజించాడు, కాని



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

నోవహు దినములలో, లోకము జలప్రళయం ద్వారా నాశనము చేయబడింది. లోక చరిత్రలో ఒక పెద్ద ఉపద్రవము సంభవించింది. నోవహు దినములలో దేవుడు ఐక్యం చేసుకొని లోకమును నాశనం చేశాడు. అయితే 2 పేతురు 3:7లో పేతురు ఇచ్చిన ముగింపును చూడండి:

> **అయితే ఇప్పుడున్న ఆకాశమును భూమియు భక్తిహీనుల తీర్పును నాశనమును జరుగు దినమువరకు అగ్నికొరకు నిలువచేయబడినవై, అదే వాక్యమువలన భద్రము చేయబడియున్నవి (2 పేతురు 3:7).**

సులువుగా చెబితే, జలప్రళయం ద్వారా ప్రాచీన లోకము ముగింపునకు వచ్చినట్లే, ప్రస్తుత ఆకాశములు మరియు భూమి కూడా తీర్పులో క్రీస్తు తిరిగివచ్చినప్పుడు ముగించబడతాయని పేతురు వాదించాడు. ఈ సారి స్పష్టముగా, తీర్పు అగ్ని ద్వారా కలుగుతుందిగాని నీటి ద్వారా కాదు, కాని దేవుడు చివరి సారిగా లోకములోని పాపమునకు విరోధముగా పోరాడుటకు నిర్ణయించుకున్నప్పుడు, ప్రాచీన జలప్రళయము వలెనె అది ఒక గొప్ప సార్వత్రిక నాశనము ద్వారా కలుగుతుంది అని మనము నిశ్చయతతో చెప్పవచ్చు.

ఈ విధంగా, నోవహు జలప్రళయం దృష్ట్యా క్రీస్తు యొక్క రాకడను చూడమని క్రొత్త నిబంధన మనకు బోధిస్తుంది. నోవహు దినములలో, గొప్ప సార్వత్రిక ఉపద్రవము ద్వారా దుష్టులు తీర్పుపొంది భూమి మీద నుండి తొలగించబడ్డారు. మరింత ఎక్కువ పరిమాణములో, క్రీస్తు మహిమలో తిరిగివచ్చినప్పుడు, మనకు తెలిసిన ఈ లోకమును పూర్తిగా ధ్వంసం చేయు ఒక ఉపద్రవము కలుగుతుంది. దుష్టులు భూమి మీద నుండి తొలగించబడతారు, మరియు క్రీస్తును అనుసరించువారు వైభవవంతమైన నిత్యమైన నూతన ఆకాశములు మరియు భూమిలోనికి చేర్చబడతారు.

## అంతిమ యుద్ధము

అయితే, మనము ఇంతకు ముందు చూసినట్లు, ప్రాచీన చరిత్రలో నోవహు జలప్రళయం తరువాత దేవుని ప్రజలు మరియు దేవుని విరోధులకు మధ్య సంఘర్షణ మరియు యుద్ధము జరిగాయి. ఈ అంశము వరుసలోనే, క్రొత్త నిబంధన క్రీస్తు యొక్క రాకను అంతిమ సార్వత్రిక యుద్ధము అని వర్ణిస్తుంది. క్రీస్తు రాకడను గూర్చి ప్రకటన 19:11-16 వచనాలలో యోహాను ఈ క్రింది విధంగా వర్ణిస్తున్నాడు:

> **మరియు పరలోకము తెరువబడియుండుట చూచితిని. అప్పుడిదిగో, తెల్లని గుఱ్ఱమొకటి కనబడెను. దానిమీద కూర్చుండియున్నవాడు నమ్మకమైనవాడును సత్యవంతుడును అను నామముగలవాడు. ఆయన నీతినిబట్టి విమర్శ చేయుచు యుద్ధము జరిగించుచున్నాడు. ఆయన నేత్రములు అగ్నిజ్వాల వంటివి, ఆయన శిరస్సుమీద అనేక కిరీటములుండెను. వ్రాయబడినయొక నామము ఆయనకు కలదు, అది ఆయనకేగాని మరి ఎవనికిని తెలియదు; రక్తములో ముంచబడిన వస్త్రము ఆయన ధరించుకొని యుండెను. మరియు దేవుని వాక్యము అను నామము ఆయనకు పెట్టబడియున్నది. పరలోకమందున్న సేనలు శుభ్రమైన తెల్లని నారబట్టలు ధరించుకొని తెల్లని గుఱ్ఱము లెక్కి ఆయనను వెంబడించుచుండిరి. జనములను కొట్టుటకై ఆయన నోటనుండి వాడిగల ఖడ్గము**

> బయలు వెడలుచున్నది. ఆయన యినుపదండముతో వారిని ఏలును; ఆయనే సర్వాధికారియగు దేవుని తీక్షణమైన ఉగ్రత అను మద్యపుతొట్టి త్రొక్కును. రాజులకు రాజును ప్రభువులకు ప్రభువును అను నామము ఆయన వస్త్రముమీదను తొడమీదను వ్రాయబడియున్నది (ప్రకటన 19:11-16).

అంత్యదినముల దర్శనము కొరకు ఉపయోగించు అమోఘమైన భాషలో, క్రీస్తు యొక్క రాకడ ఒక సార్వత్రిక యుద్ధముగా ఉంటుంది అని, అప్పుడు క్రీస్తు స్వయంగా ప్రత్యక్షమై తన విరోధులను నాశనం చేస్తాడు అని యోహాను ప్రకటించాడు. రక్షణ కొరకు క్రీస్తుయందు విశ్వాసముంచిన వారికి నిత్య విజయము యొక్క మహిమ కలుగుతుంది, కాని ఆయనను తిరస్కరించిన వారికి తీర్పు మరియు నాశనము కలుగుతాయి.

కాబట్టి క్రొత్త నిబంధన క్రీస్తు రాజ్యము యొక్క నెరవేర్పును దుష్టత్వము మీద దేవుని విజయమునకు అంతిమ అనుభవముగా గుర్తిస్తుందని మనము చూస్తాము. తన శత్రువులందరికి విరోధముగా తన రాజ్యమును స్థాపించుటకు దేవుడు నిశ్చయించుకున్నాడు. క్రీస్తు మహిమలో తిరిగివచ్చినప్పుడు, ఈ దైవిక ఉద్దేశము పూర్తిగా నెరవేర్చబడుతుంది. దుష్టులు నాశనము చేయబడతారు మరియు క్రీస్తులో దేవుని ప్రజలు నూతన ఆకాశము మరియు నూతన భూమిలో నిత్య విజయమును సమాధానమును అనుభవిస్తారు.

## ముగింపు

ఈ పాఠంలో మనము ఆదికాండము 6:9-11:9 వరకు చూశాము. లేఖనములోని ఈ భాగములో, మోషే ఇశ్రాయేలు ప్రజలను వాగ్దాన దేశము వైపుకు నడిపించుచుండగా వారికి అతడు సరియైన దిశను బయలుపరచాడు. ఈ అధ్యాయముల యొక్క సాహిత్య నిర్మాణమును, మరియు కనానును స్వాధీనపరచుకొనుటకు నిశ్చయతతో ముందుకు సాగునట్లు ఇశ్రాయేలును ప్రోత్సహించుటకు మోషే వాటిని ఎలా రూపొందించాడో మనము చూశాము. మరియు క్రొత్త నిబంధన ఈ అంశములను క్రీస్తు రాజ్యము యొక్క మూడు దశలకు ఎలా అనువర్తిస్తుందో కూడా మనము చూశాము.

పతనమైన లోకములో క్రీస్తు కొరకు జీవించు సంఘర్షణలను సవాళ్లను మనము ఎదుర్కొనుచుండగా, చాలా కాలం క్రితం మోషే ఇశ్రాయేలు ప్రజలకు ఇచ్చిన సందేశమును మనము జ్ఞాపకము చేసుకోవాలి. నోవహు ద్వారా దేవుడు ప్రాచీన లోకమును విమోచించినట్లే క్రీస్తులో దేవుడు మనలను పాప బానిసత్వము నుండి విమోచించాడు. అయితే, క్రీస్తు తన ప్రజల కొరకు తెచ్చు అంతిమ విజయము కొరకు మనము ఎదురుచూచుచుండగా, సంఘర్షణ మరియు శ్రమలను ఎదుర్కొనవలసిన మార్గములను ఆయన మన ఎదుట ఉంచాడు. అప్పటి వరకు, మనము నివసించుచున్న లోకము పూర్ణమైనది కాదని మనకు తెలుసు కాని లోకము కొరకు క్రీస్తు చేయుచున్న ఆత్మీయ యుద్ధములో ఆయనను అనుసరించుట సరియైన దిశలో ప్రయాణించుట అయ్యున్నదనే నిశ్చయతను మనము కలిగియుండవచ్చు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.